
శ్రీ మహాగణాధిపతయే నమః     శ్రీ గురుభ్యోనమః     శ్రీ మహాసరస్వత్యై నమః



శ్రీ ప్రణవపీఠాధీశులు, అభినవశుక,

ప్రవచననిధి, త్రిభాషామహాసహస్రావధాని

# బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గురుదేవులు అందించిన

# శ్రీ వరలక్ష్మీవ్రత పూజావిధానం

- ॐ శ్రావణమాసం ఆడవారికి ఎంతో విశేషమైన మాసము.
- ॐ ఈ మాసంలో మంగళగౌరీ పూజలు, లక్ష్మీదేవి పూజలను విశేషంగా చేస్తారు.
- ॐ ఈ శ్రావణమాసంలో ఆడవారికి చాలా ముఖ్యమైన పండుగ వరలక్ష్మీ వ్రతము. పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారమే ఈ పూజను ఆచరిస్తారు.
- ॐ ఆ రోజున వీలుకాకపోతే తరువాత వచ్చే శుక్రవారాలలో కూడా ఈ వ్రతాన్ని చేయవచ్చును. వరమహాలక్ష్మీపూజను వయోభేదం లేకుండా స్త్రీలంతా ఆచరించవచ్చు.
- ॐ పెళ్లయినటువంటి వారికి సుఖ సౌభాగ్యాలను, సత్సంతానమును ఆ అమ్మ అనుగ్రహిస్తుంది.
- ॐ కాగా పెళ్లి కావలసిన వారికి అనువైన సంబంధాలు కుదిరి వారు ఎంతో సుఖంగా జీవిస్తారు.
- ॐ ప్రతి ఒక్కరికి అభయ, ఆయురారోగ్య ఐశ్వర్యాలను అమ్మవారు అనుగ్రహిస్తుంది.
- ॐ పూజ్యగురుదేవులు వరలక్ష్మీ వ్రత పూజా విధానాన్ని, కావలసిన పుష్పాలు, నైవేద్యాలు ఉద్వాసన పద్ధతి మొదలైన విషయాలన్నీ మనకు వివరంగా తెలియజేసారు.

అమ్మవారి ఆశీస్సులతో, గురువుగారి అనుగ్రహంతో మనమంతా కూడా ఈ వ్రతాన్ని చేసుకుని సత్ఫలితాలను పొందుదాము.

## కావలసిన సామగ్రి

- పసుపు, కుంకుమ, వాయనం ఇవ్వడానికి అవసరమైన వస్తువులు,
- ఎర్రటి రవికె (వస్త్రం), గంధము, పూలు, పండ్లు, ఆకులు, తమలపాకులు, వక్కలు, తోరానికి దారం,
- కొబ్బరికాయలు, దీపపు కుందులు, ఐదు వత్తులతో హారతి ఇవ్వడానికి అవసరమైన పంచహారతి
- దీపారాధనకు నెయ్యి, కర్పూరం, అగరుబత్తీలు
- పసుపు గణపతి

## తోరం తయారు చేసుకొనే విధానం

తెల్లటి దారాన్ని ఐదు లేక తొమ్మిది పోగులు తీసుకుని, దానికి పసుపు రాసుకోవాలి. ఆ దారానికి ఐదు లేక తొమ్మిది పూలు కట్టి ముడులు వేయాలి. అంటే ఐదు లేక తొమ్మిది పోగుల దారాన్ని ఉపయోగించి ఐదు లేక తొమ్మిది పువ్వులతో ఐదు లేక తొమ్మిది ముడులతో తోరాలను తయారుచేసుకుని పీఠం వద్ద ఉంచుకోవాలి.

## వరలక్ష్మి వ్రత పూజా విధానము

శ్రీ మహాగణాధిపతయే నమః ఓం శ్రీ గురుభ్యోనమః హరిః ఓం

## శుచిః

అపవిత్రః పవిత్రోవా సర్వావస్థాం గతోపి వా | యః స్మరేత్ పుండరీకాక్షం స బాహ్యాభ్యంతరః శుచిః ||

పుండరీకాక్ష పుండరీకాక్ష పుండరీకాక్ష || {అనుచూ తల మీద నీళ్ళు జల్లుకోవాలి.}

## ప్రార్థన

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం | ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోప శాంతయే ||

అగజానన పద్మార్కం గజానన మహర్నిశం | అనేకదం తం భక్తానాం ఏకదంతం ఉపాస్మహే ||

తదేవ లగ్నం సుదినం తదేవ తారాబలం చంద్రబలం తదేవ |

విద్యాబలం దైవబలం తదేవ లక్ష్మీపతే తేంఽఘ్రియుగం స్మరామి ||

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః | గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః ||

యశ్శివో నామరూపాభ్యాం యాదేవీ సర్వమంగళా | తయోః సంస్మరణాత్ పుంసాం సర్వతో జయ మంగళమ్ ||

లాభస్తేషాం జయస్తేషాం కుతస్తేషాంపరాభవః | యేషామిందీవర శ్యామో హృదయస్థో జనార్దనః ||

ఆపదామపహర్తారం దాతారం సర్వసంపదాం | లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహం ||

సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థసాధికే | శరణ్యే త్ర్యంబకే గౌరీ నారాయణి నమోస్తుతే ||

ఓం శ్రీలక్ష్మీ నారాయణాభ్యాం నమః | ఓం ఉమామహేశ్వరాభ్యాం నమః |

ఓం వాణీ హిరణ్యగర్భాభ్యాం నమః | ఓం శచీపురందరాభ్యాం నమః |

ఓం అరుంధతీ వశిష్ఠాభ్యాం నమః | ఓం శ్రీ సీతారామాభ్యాం నమః |

## ఆచమనం

ఓం కేశవాయ నమః --- {అని తీర్థం తీసుకోవాలి}

ఓం నారాయణాయ నమః --- {అని తీర్థం తీసుకోవాలి}

ఓం మాధవాయనమః --- {అని తీర్థం తీసుకోవాలి}

{మళ్లీ చెయ్యి కడుగుకోవాలి}

ఓం గోవిందాయ నమః --- {అనుచూ నీళ్ళను క్రిందకు వదలాలి.}

5. ఓం విష్ణవే నమః
6. ఓం మధుసూధనాయ నమః
7. ఓం త్రివిక్రమాయ నమః
8. ఓం వామనాయ నమః
9. ఓం శ్రీధరాయ నమః
10. ఓం హృషీకేశాయ నమః
11. ఓం పద్మనాభాయ నమః
12. ఓం దామోదరాయ నమః
13. ఓం సంకర్షణాయ నమః
14. ఓం వాసుదేవాయ నమః
15. ఓం ప్రద్యుమ్నాయ నమః
16. ఓం అనిరుద్ధాయ నమః
17. ఓం పురుషోత్తమాయ నమః
18. ఓం అధోక్షజాయ నమః
19. ఓం నారసింహాయ నమః
20. ఓం అచ్యుతాయ నమః
21. ఓం జనార్దనాయ నమః
22. ఓం ఉపేంద్రాయ నమః
23. ఓం హరయే నమః
24. ఓం శ్రీ కృష్ణాయ నమః

## భూశుద్ధి

ఉత్తిష్ఠంతు భూతపిశాచాః ఏతే భూమిభారకాః | ఏతేషామవిరోధేన బ్రహ్మకర్మ సమారభే ||

{అని శుద్ధి చేసినట్టుగా నాలుగు దిక్కులా ఉద్ధరిణితో నీళ్ళ చల్లాలి.}

## ప్రాణాయామం

ఓం భూః | ఓం భువః | ఓగ్ం సువః | ఓం మహః | ఓం జనః | ఓం తపః | ఓగ్ం సత్యం | ఓం తత్సవితుర్వరేణ్యం

భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ |

ఓం ఆపోజ్యోతీరసోఽమృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్ ||

## సంకల్పం

మమ ఉపాత్త సమస్త దురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వర ముద్దిశ్య శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం శుభాభ్యాం శుభే శోభనే ముహూర్తే శ్రీ మహావిష్ణోః ఆజ్ఞయా ప్రవర్తమానస్య అద్య బ్రహ్మణః ద్వితీయ పరార్థే శ్వేతవరాహ కల్పే వైవస్వత మన్వంతరే కలియుగే ప్రథమపాదే జంబూద్వీపే భరతవర్షే భరతఖండే మేరోః దక్షిణ దిగ్భాగే శ్రీశైలస్య_____ప్రదేశే,____నద్యోః మధ్య ప్రదేశే లక్ష్మీ నివాసగృహే, సమస్తదేవతా బ్రాహ్మణ ఆచార్య హరిహర గురుచరణ సన్నిధౌ అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన శ్రీ_______నామ సంవత్సరే ____ఆయనే,_____ఋతౌ,_____మాసే_____పక్షే,____తిథౌ,____వాసరే____నక్షత్రే_____యోగే_____కరణే ఏవం గుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ శ్రీమాన్ శ్రీమతః_______(గోత్రం) గోత్రోద్భవస్య_____________ (భర్త పేరు) నామధేయః తస్య ధర్మపత్నీ _________(మీ పేరు) నామధేయవతి మమ సహకుటుంబస్య క్షేమ స్థైర్య ధైర్య వీర్య విజయ అభయ ఆయుః ఆరోగ్య ఐశ్వర్య అభివృద్ధ్యర్థం, ధర్మ అర్థ కామ మోక్ష చతుర్విధ పురుషార్థ ఫల సిద్ధ్యర్థం, ధన కనక వస్తు వాహన సమృద్ధ్యర్థం, సర్వాభీష్ట సిద్ధ్యర్థం, సర్వ అరిష్ట నివారణార్థం, దేహగ్రస్థ ఆధివ్యాధి పీడా నివారణార్థం, సర్వకార్యేషు దిగ్విజయ సిద్ధ్యర్థం, శ్రీ వరలక్ష్మీ వ్రత అనుష్ఠానం అహం కరిష్యే| శ్రీ వరలక్ష్మీదేవతాం ఉద్దిశ్య, శ్రీ వరలక్ష్మీదేవతా ప్రీత్యర్థం సంభవద్భిః ద్రవ్యైః సంభవద్భిః ఉపచారైశ్చ సంభవతా నియమేన సంభవతా ప్రకారేణ యావచ్ఛక్తి ధ్యాన ఆవాహనాది షోడశోపచార పూజాం కరిష్యే ||

{కాసిని నీళ్లు పళ్ళెంలో విడిచిపెట్టాలి.}

## దీపారాధన

సాజ్యం త్రివర్తి సంయుక్తం వహ్నినా యోజితం ప్రియం | గృహాణ మంగళం దీపం త్రైలోక్య తిమిరాపహమ్ ||

భక్త్యా దీపం ప్రయచ్ఛామి దేవాయ పరమాత్మనే | త్రాహిమాం నరకాత్ ఘోరాత్ దివ్య జ్యోతిః నమోస్తుతే||

{అని పలిస్తూ పూజలో దీపాన్ని వెలిగించాలి.}

దీపార్థం ప్రార్థనా పూర్వక నమస్కారాన్ సమర్పయామి.

ఆదౌ నిర్విఘ్నేన పరిసమాప్త్యర్థం శ్రీ మహాగణాధిపతి పూజాం చ కరిష్యే

సుముఖశ్చైకదంతశ్చ కపిలో గజకర్ణకః | లంబోదరశ్చ వికటో విఘ్నరాజో గణాధిపః ||

ధూమకేతుర్గణాధ్యక్షః ఫాలచంద్రో గజాననః | వక్రతుండః శూర్పకర్ణో హేరంబ స్కంద పూర్వజః

షోడశైతాని నామాని యఃపఠేత్ శృణుయాదపి విద్యారంభే వివాహేచ ప్రవేశే నిర్గమే తథా

సంగ్రామే సర్వకార్యేషు విఘ్నస్తస్య న జాయతే ||

## కలశారాధనం

కలశే గంధ పుష్పాక్షతైరభ్యర్చ్య | (గంధ పుష్ప అక్షతలను వేసి)

కలశే ఉదకం పూరయిత్వా | (కలశ పాత్రలో నీటిని పోసి)

కలశస్యోపరి హస్తం నిధాయ | (కలశ పాత్ర పై చేతిని ఉంచి)

ఓం కలశస్య ముఖే విష్ణుః కంఠే రుద్రః సమాశ్రితః | మూలే తత్ర స్థితో బ్రహ్మ మధ్యే మాతృగణా స్మృతాః ||

కుక్షౌ తు సాగరాః సర్వే సప్తద్వీపా వసుంధరా | ఋగ్వేదోఽథ యజుర్వేదో సామవేదో హ్యథర్వణః ||

అంగైశ్చ సహితాః సర్వే కలశాంబు సమాశ్రితాః |

నీళ్ళల్లో ఓం కారం గానీ, శ్రీకారం కానీ రాస్తూ,

గంగే చ  యమునే చైవ గోదావరి సరస్వతీ | నర్మదే సింధు కావేరీ జలేఽస్మిన్ సన్నిధిం కురు ||

ఓం ఓం ఓం కలశోదకేన పూజా ద్రవ్యాణి సంప్రోక్ష్య, దేవం సంప్రోక్ష్య, ఆత్మానం చ సంప్రోక్ష్య

## హరిద్రాగణపతి పూజ

## ధ్యానం

శ్రీ మహాగణాధిపతయే నమః ధ్యాయామి, మొదటి ఉపచారం ధ్యానం.

ధ్యానశ్లోకం:

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం | ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోప శాంతయే ||

ఈ శ్లోకం చదివి విఘ్నేశ్వరుని ధ్యానం చేయాలి. రెండు పుష్పాలు తీసుకుని, స్వామి వారి మీద పెట్టి,

ఓం అసునీతే పునరస్మాసుచక్షుః పునః ప్రాణమిహనో దేహిభోగం| జ్యోక్పశ్యేషు సూర్యముచ్చరంత మనుమతే మృడయాన స్వస్తి || అమృతం వై ప్రాణాః అమృతమాపః ప్రాణానేవ యథాస్థాన ముపహ్వయతే||

పువ్వు కళ్ళకు అద్దుకుని స్వామివారి మీద పెట్టాలి

## ఆవాహనం

శ్రీ మహాగణాధిపతయే నమః ప్రాణ ప్రతిష్ఠాపన ముహూర్త శుభముహూర్తోస్తు.

స్వామి వారి మీద అక్షతలు వేయాలి. శ్రీ మహాగణాధిపతయే నమః ఆవాహయామి. ఇప్పుడు స్వామి వారిని ఇందులోకి ఆహ్వానించాము

## సింహాసనం

నవరత్నఖచిత సింహాసనార్థం అక్షతాన్ సమర్పయామి. స్వామి వారి మీద అక్షతలు వేయాలి.

## పాద్యం

శ్రీ మహాగణాధిపతయే నమో నమః పాదయోః పాద్యం సమర్పయామి. కలశంలోని నీళ్ళు స్వామి వారి పాదాల మీద చల్లి కాళ్ళు కడిగితే దానికి పాద్యము అని పేరు.

## అర్ఘ్యం

శ్రీ మహాగణాధిపతయే నమో నమః హస్తయోః అర్ఘ్యం సమర్పయామి. తదనంతరం రెండు చేతులు శుభ్రం చేసుకుని అందులో పొయ్యటానికి నీళ్ళు ఇస్తారు.

## ఆచమనం

శ్రీ మహాగణాధిపతయే నమః ముఖే శుద్ధ ఆచమనం సమర్పయామి. ముఖం మీద నీరు చల్లాలి. ఆచమనం కాబట్టి తాగడానికి కూడా పనికి వస్తాయి నీళ్ళు.

## స్నానం

శ్రీ మహాగణాధిపతయే నమో నమః స్నపయామి. ఇప్పుడు స్వామివారిపై కొద్ది కొద్దిగా నీళ్ళు పుష్పంతో జల్లాలి.

ఓం ఆపోహిష్ఠా మయోభువః తాన ఊర్జే దధాతన । మహేరణా యచక్షసే । యోవః శివతమోరసః । తస్యభాజయతేహనః । ఉశతీరివ మాతరః । తస్మా అరంగ మామవః । యస్యక్షయాయ జిన్వథ । ఆపోజనయథా చ నః ।

శ్రీ మహాగణాధిపతయే నమః శుద్ధోదక స్నానం సమర్పయామి. స్నానానంతరం శుద్ధ ఆచమనం సమర్పయామి. స్నానానంతరం కూడా మళ్ళీ ఆచమనం సమర్పించాలి.

## వస్త్రం

ఓం అభివస్త్రాసు వసనాన్యర్ షాభిదేనూస్సు దుఘూః పూజమానః
అభిచంద్రా భర్త వేనో హిరణ్యా భ్యశ్వాన్ రథినో దేవసోమ
శ్రీ మహాగణాధిపతయే నమః వస్త్రయుగ్మం సమర్పయామి. రెండు వస్త్రములను గణపతికి సమర్పించాలి.

## యజ్ఞోపవీతం

ఓం యజ్ఞోపవీతం పరమం పవిత్రం ప్రజాపతేర్యత్సహజం పురస్తాత్
ఆయుష్యమగ్ర్యం ప్రతిముంచ శుభ్రం యజ్ఞోపవీతం బలమస్తు తేజః ||
శ్రీ మహాగణాధిపతయే నమో నమః ఉపవీతం సమర్పయామి.

## గంధం

ఓం గంధద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాం కరీషిణీం ఈశ్వరీగ్ం సర్వభూతానాం తామిహోపహ్వయే శ్రియమ్ || శ్రీ మహాగణాధిపతయే నమః దివ్యశ్రీ చందనం సమర్పయామి.

## పుష్పం

ఆయనేతే పరాయణే దుర్వారో హంతు పుష్పిణీ ప్రాదాశ్చ పుండరీకాణి సముద్రస్యగృహాయినే.

శ్రీ మహాగణాధిపతయే నమః అలంకారార్థం పుష్పైః పూజయామి. అలంకారం కోసం పుష్పాలు సమర్పించాలి.

16 నామములతో పుష్పపూజ చెయ్యాలి.

ఓం సుముఖాయనమః

ఓం ఏకదంతాయనమః

ఓం కపిలాయనమః

ఓం గజకర్ణకాయనమః

ఓం లంబోదరాయనమః

ఓం వికటాయనమః

ఓం విఘ్నరాజాయనమః

ఓం గణాధిపాయనమః

ఓం ధూమకేతవేనమః

ఓం గణాధ్యక్షాయనమః

ఓం ఫాలచంద్రాయనమః

ఓం గజాననాయనమః

ఓం వక్రతుండాయనమః

ఓం శూర్పకర్ణాయనమః

ఓం హేరంబాయనమః

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః నానావిధ పరిమళ పత్రపుష్పాణి సమర్పయామి.

## ధూపం

ఆఘ్రేయస్సర్వదేవానాం ధూపోయం ప్రతిగృహ్యతాం ||

శ్రీ మహాగణాధిపతయే నమః, ధూపమాఘ్రాపయామి.

## దీపం

గృహాణ మంగళం దీపం త్రైలోక్య తిమిరాపహం || భక్త్యా దీపం ప్రయచ్ఛామి దేవాయ పరమాత్మనే.

త్రాహిమాన్నరకాద్ఘోరాత్ దివ్యజ్యోతిః నమోస్తుతే ||

శ్రీ మహాగణాధిపతయే నమః సాక్షాత్ దీపం దర్శయామి.

ధూప దీపానంతరం శుద్ధ ఆచమనం సమర్పయామి.

ధూప దీపాలు అయ్యాక, కాసిని నీళ్ళు కలశంలో నుండి తీసుకుని పక్కన ఉన్న పళ్ళెంలో పొయ్యాలి.

## నైవేద్యం

ఇప్పుడు నైవేద్యం స్వామివారికి సమర్పించాలి. బెల్లం నైవేద్యం పెట్టాలి, లేకపోతే పళ్ళు ఉంటే పెట్టవచ్చు.

ఓం భూర్భువస్సువః  ఓం తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ సత్యంత్వర్తేన పరిషించామి | అమృతమస్తు అమృతోపస్తరణమసి |

గుడం (బెల్లం) నివేదయామి, కదళీఫలే నివేదయామి.

ఓం ప్రాణాయస్వాహా, ఓం అపానాయ స్వాహా, ఓం వ్యానాయ స్వాహా, ఓం ఉదానాయ స్వాహా, ఓం సమానాయ స్వాహా, ఓం బ్రహ్మణే నమః మధ్యే మధ్యే పానీయం సమర్పయామి. అమృతానపిధానమసి, ఉత్తరాపోశనం సమర్పయామి.

## తాంబూలం

పూగీఫల సమాయుక్తం నాగవల్లీ దళైర్యుతం ముక్తా చూర్ణ సమాయుక్తాం తాంబూలం ప్రతిగృహ్యతాం ||

తాంబూలం సమర్పయామి. ఇప్పుడు తాంబూలం సమర్పించాలి. తాంబూల చర్వణానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి.

## మంగళహారతి

ఇప్పుడు మంగళ హారతి ఇవ్వాలి.

నీరాజనమిదం దేవ కర్పూరేణ సమన్వితం దివ్యతేజోమయం దేవ గృహాణ జగదీశ్వర||

సమస్త సన్మంగళాని భవంతు. నిత్యశ్రీరస్తు. నిత్య మంగళాని భవంతు.

శ్రీ మహాగణాధిపతయే నమః ఆనంద కర్పూరనీరాజనం దర్శయామి. నీరాజనానంతరం శుద్ధ ఆచమనం సమర్పయామి. నమస్కరోమి. హర పార్వతీపుత్రాయ నమః. బోలో గణేష్ మహరాజ్ కీ జై

ఎప్పుడూ ఆనంద కర్పూర నీరాజనం ఇచ్చాక కాసిని నీళ్ళు స్వామి వారి మీద పొయ్యాలి. గణేశ మహరాజ్ కీ జై

## మంత్రపుష్పం

మంత్రపుష్పానికి రెండు పూలు మరియు అక్షతలు చేత్తో పట్టుకోవాలి.

సుముఖశ్చైకదంతశ్చ కపిలో గజకర్ణకః | లంబోదరశ్చ వికటో విఘ్నరాజో గణాధిపః ||

ధూమకేతుర్గణాధ్యక్షః ఫాలచంద్రో గజాననః | వక్రతుండః శూర్పకర్ణో హేరంబః స్కందపూర్వజః ||

షోడశైతాని నామాని యఃపఠేత్ శృణుయాదపి | విద్యారంభే వివాహేచ ప్రవేశే నిర్గమే తథా |

సంగ్రామే సర్వకార్యేషు విఘ్నస్తస్య న జాయతే ||

శ్రీ మహాగణాధిపతయే నమః అనేక సువర్ణదివ్యవేదోక్త మంత్రపుష్పాంజనం సమర్పయామి.

## ఆత్మ ప్రదక్షిణం

ఆత్మ ప్రదక్షిణం చెయ్యాలి. తమ చుట్టూ తాము తిరగాలి.

యానికానిచ పాపాని జన్మాంతర కృతానిచ తానితాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదే పదే |

పాపోహం పాప కర్మాఉహం పాపాత్మా పాప సంభవః || త్రాహిమాం కృపయా దేవ శరణాగతవత్సల |

అన్యథా శరణంనాస్తి త్వమేవ శరణం మమ | తస్మాత్ కారుణ్య భావేన రక్ష రక్ష గణాధిప ||

ఆత్మ ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి. మనం నేను అనుకున్నంత వరకు, అహంకారం ఉన్నంత వరకు మనకు పాపం ఉంటుంది కాబట్టి మనం పాపాత్ములమే. ఈ విధంగా ఆయనకి ఆత్మ ప్రదక్షిణ నమస్కారం సమర్పించాము. ఇప్పుడు అక్షతలు తీసుకుని చేతిలో నీళ్ళు వేసుకుని మయాదేవా అని అనుకుని అక్షతలు నీళ్ళు కూడా పళ్ళెంలో వదిలి పెట్టాలి.

మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం గణాధిప | యత్పూజితం త్వయాదేవ పరిపూర్ణం తదస్తుతే ||

అనయా ధ్యానావాహనాది షోడశోపచార పూజావిధినా సర్వాత్మకః శ్రీ మహాగణాధిపతిః సుప్రీతః సుప్రసన్నః వరదః భవతు.

ఏతత్ఫలం శ్రీ మహాగణాధిపతి పాదారవిందార్పణమస్తు | శ్రీ మహాగణాధిపతి దేవతా ప్రసాదం శిరసా గృహ్ణామి.

వినాయకునికి పూజ చేసిన ఒక పుష్పం తీసుకుని కళ్ళకు అద్దుకుని జడలో పెట్టుకోవాలి. తరువాత పూజ చేసిన అక్షతలు తీసుకుని తల మీద వేసుకోవాలి. ఇలా చేయడం వలన మనకున్న విఘ్నాలు తొలగి మహాపవిత్రమైనశక్తి మనలో చేరి వరలక్ష్మీవ్రతము చేయడానికి కావలసిన అనుమతి భగవంతుని ద్వారా మనకి లభిస్తుంది.

## ఉద్వాసన

ఇప్పుడు స్వామివారికి ఉద్వాసన చెప్పాలి. అంటే పైకి ఒకసారి ఎత్తి క్రింద పెట్టాలి.

ఓం యజ్ఞేన యజ్ఞమయజంత దేవాః తాని ధర్మాణి ప్రథమా న్యాసన్

తేహనాకం మహిమానస్సచంతే యత్ర పూర్వే సాధ్యాస్సంతి దేవాః

శ్రీ మహాగణాధిపతయే నమః యథాస్థానం ప్రవేశయామి. క్షేమార్థే పునరాగమనాయచ.

ఇప్పటిదాకా విఘ్నేశ్వరుని ఆవాహనం చేసి పూజించాము. యధాస్థానానికి పంపాము. దానికి ఉద్వాసన అని పేరు.

ఇక్కడితో గణపతి పూజ పూర్తి అయింది.

## వరలక్ష్మీవ్రత వైశిష్ట్యం

వరలక్ష్మీవ్రతం చేసిన వారికి సకల శుభములు కలిగి అమ్మవారి దివ్య కటాక్షం లభిస్తుంది. వరలక్ష్మీ వ్రతాన్ని స్త్రీలు, పురుషులు అందరూ చేసుకోవాలి. పురుషులు చేస్తే ధనం పెరుగుతుంది. భార్యాభర్తలు ఆనందంగా ఉంటారు. స్త్రీ చేస్తే సౌభాగ్యం కలుగుతుంది. ఇద్దరూ కలిసి చేస్తే జీవితకాలం సంతోషం

కలుగుతుంది. వ్రతములో భాగంగా ఒక మండపం పెట్టుకుని, నూతన వస్త్రాన్ని పరిచి, కలశ స్థాపన చేయాలి. కలశంలో అమ్మవారిని ఆవాహన చేసి షోడశోపచార పూజ చేయాలి. చారుమతి కథ, భృగుమహర్షి కథ వినాలి.

పాయసాన్నం, దధ్యోదనం, పులిహోర నివేదించాలి. తాము తిని ఇతరులకు పెట్టాలి. ఇలా చేసిన వారికి జీవితంలో అన్నపానీయాలకు లోటు ఉండదు. కొబ్బరికాయ ఒకటికి తక్కువ కాకుండ కొట్టి పానకం, వడపప్పు, చలిమిడి నివేదించాలి. ముత్తైదువలకు పూజ చేసి గాజులు, వస్త్రములు, కాటుక, తాంబూలము ఇవ్వాలి. బ్రహ్మచర్యదీక్ష తప్పని సరిగా పాటించాలి. నేలపైన పడుకోవాలి. కుదరనివారు కొత్త దుప్పటి పరచుకుని చెక్కపైన నిదురించవచ్చు. సాయంత్రంవేళ లక్ష్మీదేవి గుడిలో ప్రదక్షిణలు చేయాలి. లక్ష్మీనారాయణులు గురుదంపతుల రూపంలో ఉంటారు. గురుదంపతులను పూజించి ప్రదక్షిణ చేయాలి. కుదరని వారు కనీసం గురువుల పటం పెట్టుకుని పూజించాలి. అమ్మవారిని పసుపు కొమ్ములతో అర్చించాలి. శ్రీ సూక్తం పారాయణ తప్పకుండా చేయాలి, లేదా వినాలి. అమ్మవారిని అష్టోత్తరశతనామాలతో, బిల్వపత్రాలతో పూజించాలి. ఇలా చేయడం వలన సంపదలకు లోటు ఉండదు. శక్తిని అనుసరించి సువర్ణ, రజతదానాలు చేయాలి. అన్నదానం చేయాలి. కప్పుకోవటానికి పనికివచ్చే దుప్పటి కానీ, శాలువా కానీ మహానుభావులైన గురువులకు దానం చేస్తే, భార్యాభర్తలు ఎప్పుడూ ఐకమత్యంతో జీవిస్తారు. ఈ వ్రతమును ఈరోజు (పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారం) ఆచరించకపోతే, చివరి శుక్రవారం చేసుకోవచ్చు. సంపదలు అనగా ఒక్క ధనము మాత్రమే కాదు; సంతానం, ఆరోగ్యం, విద్య తదితరులు కూడా.

## వరలక్ష్మీదేవి షోడశోపచారపూజ

### పునః సంకల్పం

మళ్ళీ ఆచమనం చేసి, అక్షతలు వాసన చూసి ఎడమచేతివైపు వేసి సంకల్పం చెప్పుకోవాలి.

పూర్వోక్త ఏవం గుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ, అస్మాకం సహకుటుంబానాం క్షేమస్థైర్య విజయాయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధ్యర్థం ధర్మార్థకామమోక్ష చతుర్విధ పురుషార్థ ఫల సిద్ధ్యర్థం సత్సంతాన సౌభాగ్య ఫలావాప్త్యర్థం శ్రీ వరలక్ష్మీదేవతా ముద్దిశ్య శ్రీ వరలక్ష్మీ దేవతా ప్రీత్యర్థం కల్పోక్త విధానేన యావచ్ఛక్తి ధ్యానావాహనాది అష్టోత్తరశతనామ పూజాం కరిష్యే.

### ధ్యానం

పద్మాసనే పద్మకరే సర్వలోకైక పూజితే | నారాయణప్రియే దేవీ సుప్రీతా భవ సర్వదా ||

క్షీరోదార్ణవ సంభూతే కమలే కమలాలయే | సుస్థిరా భవ మే గేహే సురాసుర నమస్కృతే ||

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః ధ్యాయామి || ధ్యానం సమర్పయామి.

## ఆవాహనం

సర్వమంగళ మాంగళ్యే విష్ణువక్షఃస్థలాలయే | ఆవాహయామి దేవీ త్వాం సుప్రీతా భవ సర్వదా ||

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః ఆవాహయామి | ఆవాహనార్థం అక్షతాన్ సమర్పయామి ||

## సింహాసనం

సూర్యాయుత నిభస్ఫూర్తి స్ఫురద్రత్నవిభూషితే | సింహాసనమిదం దేవీ స్థీయతాం సురపూజితే ||

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః రత్నసింహాసనం సమర్పయామి | సింహాసనార్థం అక్షతాన్ సమర్పయామి ||

## అర్ఘ్యం

శుద్ధోదకం చ పాత్రస్థం గంధ పుష్పాది మిశ్రితం | అర్ఘ్యం దాస్యామి తే దేవీ గృహ్యతాం హరివల్లభే||

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః అర్ఘ్యం సమర్పయామి

## పాద్యం

సువాసిత జలం రమ్యం సర్వతీర్థ సముద్భవం | పాద్యం గృహాణ దేవీ త్వం సర్వదేవ నమస్కృతే||

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః పాద్యం సమర్పయామి ||

## ఆచమనీయం

సువర్ణ కలశానీతం చందనాగరు సంయుతం | గృహాణాచమనం దేవీ మయాదత్తం శుభప్రదే||

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః ఆచమనీయం సమర్పయామి ||

## పంచామృత స్నానం

పయోదధి ఘృతోపేతం శర్కరామధు సంయుతం | పంచామృతస్నానమిదం గృహాణ కమలాలయే ||

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః పంచామృతస్నానం సమర్పయామి ||

## శుద్ధోదకస్నానం

గంగాజలం మయాऽనీతం మహాదేవశిరఃస్థితం | శుద్ధోదక స్నానమిదం గృహాణ విధుసోదరి ||

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః శుద్ధోదక స్నానం సమర్పయామి || స్నానానంతరం ఆచమనీయం సమర్పయామి |

## వస్త్రయుగ్మం

సురార్చితాంఘ్రి యుగళే దుకూలవసనప్రియే | వస్త్రయుగ్మం ప్రదాస్యామి గృహాణ సురపూజితే||

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః వస్త్రయుగ్మం సమర్పయామి ||

## ఆభరణాని

కేయూర కంకణా దివ్యే హార నూపుర మేఖలాః | విభూషణాన్య మూల్యాని గృహాణ ఋషిపూజితే ||

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః ఆభరణాని సమర్పయామి ||

## మాంగళ్యం

తప్తహేమకృతం దేవీ మాంగళ్యం మంగళప్రదం | మయా సమర్పితం దేవీ గృహాణ త్వం శుభప్రదే||

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః మాంగళ్యం సమర్పయామి ||

## గంధం

కర్పూరాగరు కస్తూరి రోచనాదిభిరన్వితం | గంధం దాస్యామ్యహం దేవి ప్రీత్యర్థం ప్రతిగృహ్యతాం ||

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః గంధం సమర్పయామి ||

## అక్షతాన్

అక్షతాన్ ధవళాన్ దివ్యాన్ శాలీయాన్ తండులాన్ శుభాన్ | హరిద్రా కుంకుమోపేతాన్ గృహ్యతామబ్ధిపుత్రికే ||

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః అక్షతాన్ సమర్పయామి

## పుష్పపూజ

మల్లికా జాజికుసుమైః చంపకైర్వకులైరపి | శతపత్రైశ్చ కల్హారైః పూజయామి హరిప్రియే ||

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః పుష్పాణి పూజయామి ||

## అథాంగపూజ

పువ్వులు లేదా అక్షతలతో కలశానికి పూజ చేయాలి.

ఓం చంచలాయై నమః - పాదౌ పూజయామి, ఓం చపలాయై నమః - జానునీ పూజయామి, ఓం పీతాంబరాయైనమః - ఊరూ పూజయామి, ఓం కమలవాసిన్యైనమః - కటిం పూజయామి, ఓం పద్మాలయాయైనమః - నాభిం పూజయామి, ఓం మదనమాత్రేనమః - స్తనౌ పూజయామి, ఓం కంబుకంఠ్యై నమః - కంఠం పూజయామి, ఓం సుముఖాయైనమః - ముఖం పూజయామి, ఓం సునేత్రాయైనమః – నేత్రౌ పూజయామి, ఓం రమాయై నమః - కర్ణౌ పూజయామి, ఓం కమలాయై నమః - శిరః పూజయామి, ఓం శ్రీ వరలక్ష్మ్యైనమః - సర్వాణ్యంగాని పూజయామి ||

(ఆ తరువాత పుష్పాలతో అమ్మవారిని అష్టోత్తర శతనామాలతో పూజించాలి)

## శ్రీ వరలక్ష్మీ అష్టోత్తర శతనామావళి

ఓం ప్రకృత్యై నమః

ఓం వికృత్యై నమః

ఓం విద్యాయై నమః

ఓం సర్వభూతహితప్రదాయై నమః

ఓం శ్రద్ధాయై నమః

ఓం విభూత్యై నమః

ఓం సురభ్యై నమః

ఓం పరమాత్మికాయై నమః

ఓం వాచే నమః | 10
ఓం పద్మాలయాయై నమః
ఓం పద్మాయై నమః
ఓం శుచయే నమః
ఓం స్వాహాయై నమః
ఓం స్వధాయై నమః
ఓం సుధాయై నమః
ఓం ధన్యాయై నమః
ఓం హిరణ్మయ్యై నమః
ఓం లక్ష్మ్యై నమః | 20
ఓం నిత్యపుష్టాయై నమః
ఓం విభావర్యై నమః
ఓం అదిత్యై నమః
ఓం దిత్యై నమః
ఓం దీప్తాయై నమః
ఓం వసుధాయై నమః
ఓం వసుధారిణ్యై నమః
ఓం కమలాయై నమః
ఓం కాంతాయై నమః | 30
ఓం కామాక్ష్యై [క్షమాయై] నమః
ఓం క్షీరోదసంభవాయై నమః
ఓం అనుగ్రహప్రదాయై నమః
ఓం బుద్ధ్యై నమః
ఓం అనఘాయై నమః
ఓం హరివల్లభాయై నమః
ఓం అశోకాయై నమః
ఓం అమృతాయై నమః
ఓం దీప్తాయై నమః | 40
ఓం లోకశోకవినాశిన్యై నమః
ఓం ధర్మనిలయాయై నమః
ఓం కరుణాయై నమః
ఓం లోకమాత్రే నమః
ఓం పద్మప్రియాయై నమః
ఓం పద్మహస్తాయై నమః
ఓం పద్మాక్ష్యై నమః
ఓం పద్మసుందర్యై నమః
ఓం పద్మోద్భవాయై నమః | 50
ఓం పద్మముఖ్యై నమః
ఓం పద్మనాభప్రియాయై నమః
ఓం రమాయై నమః
ఓం పద్మమాలాధరాయై నమః
ఓం దేవ్యై నమః
ఓం పద్మిన్యై నమః
ఓం పద్మగంధిన్యైనమః
ఓం పుణ్యగంధాయై నమః
ఓం సుప్రసన్నాయై నమః | 60
ఓం ప్రసాదాభిముఖ్యైనమః
ఓం ప్రభాయై నమః
ఓం చంద్రవదనాయై నమః
ఓం చంద్రాయై నమః
ఓం చంద్రసహోదర్యై నమః
ఓం చతుర్భుజాయై నమః
ఓం చంద్రరూపాయై నమః
ఓం ఇందిరాయై నమః
ఓం ఇందుశీతలాయై నమః | 70
ఓం ఆహ్లోదజనన్యై నమః
ఓం పుష్ట్యైనమః
ఓం శివాయై నమః
ఓం శివకర్యై నమః
ఓం సత్యై నమః

ఓం విమలాయై నమః
ఓం విశ్వజనన్యై నమః
ఓం తుష్ట్యై నమః
ఓం దారిద్రనాశిన్యై నమః | 80
ఓం ప్రీతిపుష్కరిణ్యైనమః
ఓం శాంత్యై నమః
ఓం శుక్లమాల్యాంబరాయై నమః
ఓం శ్రియై నమః
ఓం భాస్కర్యై నమః
ఓం బిల్వనిలయాయై నమః
ఓం వరారోహాయై నమః
ఓం యశస్విన్యైనమః
ఓం వసుంధరాయై నమః | 90
ఓం ఉదారాంగాయై నమః
ఓం హరిణ్యై నమః
ఓం హేమమాలిన్యై నమః
ఓం ధనధాన్యకర్యై నమః
ఓం సిద్ధయే నమః
ఓం స్త్రైణసౌమ్యాయై నమః
ఓం శుభప్రదాయై నమః
ఓం నృపవేశ్మ గతానందాయై నమః
ఓం వరలక్ష్మ్యై నమః
ఓం వసుప్రదాయై నమః
ఓం శుభాయై నమః
ఓం హిరణ్యప్రాకారాయై నమః
ఓం సముద్రతనయాయై నమః
ఓం జయాయై నమః
ఓం మంగళాదేవ్యై నమః
ఓం విష్ణువక్షఃస్థలస్థితాయై నమః
ఓం విష్ణుపత్న్యై నమః
ఓం ప్రసన్నాక్ష్యైనమః
ఓం నారాయణసమాశ్రితాయై నమః
ఓం దారిద్రధ్వంసిన్యై నమః
ఓం దేవ్యై నమః
ఓం సర్వోపద్రవవారిణ్యై నమః
ఓం నవదుర్గాయై నమః
ఓం మహాకాళ్యై నమః
ఓం బ్రహ్మవిష్ణుశివాత్మికాయై నమః
ఓం త్రికాలజ్ఞానసంపన్నాయై నమః
ఓం భువనేశ్వర్యై నమః ||

ఓం శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమో నమః నానా విధ పరిమళ పత్ర పుష్పాంజలిం సమర్పయామి.

అష్టోత్తరశతనామ పూజాం సమర్పయామి.

## తోరగ్రంధి పూజ

తోరాలను అమ్మవారి వద్ద పెట్టి అక్షతలతో ఈ క్రింది విధంగా పూజ చేయాలి.

ఓం కమలాయైనమః - ప్రథమగ్రంథిం పూజయామి,

ఓం రమాయైనమః - ద్వితీయ గ్రంథింపూజయామి,

ఓం లోకమాత్రేనమః - తృతీయ గ్రంథింపూజయామి,

ఓం విశ్వజనన్యైనమః - చతుర్థగ్రంథింపూజయామి,

ఓం మహాలక్ష్మ్యై నమః - పంచమగ్రంథిం పూజయామి,

ఓం క్షీరాబ్ధితనయాయై నమః - షష్ఠమ గ్రంథిం పూజయామి,

ఓం విశ్వసాక్షిణ్యై నమః - సప్తమగ్రంథిం పూజయామి,

ఓం చంద్రసోదర్యైనమః - అష్టమగ్రంథిం పూజయామి,

ఓం శ్రీ వరలక్ష్మియై నమః - నవమగ్రంథిం పూజయామి.

## ధూపం

దశాంగం గుగ్గులోపేతం సుగంధం చ మనోహరం | ధూపం దాస్యామి తే దేవీ గృహాణ కమలప్రియే ||

శ్రీ వరలక్ష్మి దేవతాయై నమః ధూపమాఘ్రాపయామి ||

## దీపం

ఘృతాక్తవర్తి సమాయుక్తం అంధకార వినాశకం | దీపం దాస్యామి తే దేవీ గృహాణముదితా భవ ||

శ్రీ వరలక్ష్మి దేవతాయై నమః దీపం సమర్పయామి ||

## నైవేద్యం

నైవేద్యం షడ్రసోపేతం దధి మధ్వాజ్య సంయుతం | నానాభక్ష్యఫలోపేతం గృహాణ హరివల్లభే ||

ఓం భూర్భువస్సువః ఓం తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ సత్యంత్వర్తేన పరిషించామి | అమృతమస్తు అమృతోపస్తరణమసి | శ్రీ వరలక్ష్మి దేవ్యై నమః నైవేద్యం సమర్పయామి

హరిద్రాన్న నైవేద్యం సమర్పయామి, మోదక నైవేద్యం సమర్పయామి, భక్ష్య నైవేద్యం సమర్పయామి, గుడపిష్ట నైవేద్యం సమర్పయామి, పానక నైవేద్యం సమర్పయామి, గుడాన్న నైవేద్యం సమర్పయామి, దధ్యన్న నైవేద్యం సమర్పయామి, నారికేల సకల ఫలాని నైవేద్యం సమర్పయామి, పాయసాన్న నైవేద్యం సమర్పయామి, సమస్త భక్ష్య, భోజ్య నైవేద్యం సమర్పయామి

ఓం ప్రాణాయస్వాహా, ఓం అపానాయ స్వాహా, ఓం వ్యానాయ స్వాహా, ఓం ఉదానాయ స్వాహా, ఓం సమానాయ స్వాహా, ఓం బ్రహ్మణే నమః మధ్యే మధ్యే పానీయం సమర్పయామి. అమృతానపిధానమసి, ఉత్తరాపోశనం సమర్పయామి.

## పానీయం

ఘనసార సుగంధేన మిశ్రితం పుష్పవాసితం | పానీయం గృహ్యతాం దేవీ శీతలం సుమనోహరం ||

శ్రీ వరలక్ష్మి దేవతాయై నమః పానీయం సమర్పయామి ||

## తాంబూలం

పూగీఫల సమాయుక్తం నాగవల్లీ దళైర్యుతం | ముక్తాచూర్ణ సమాయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతాం ||

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః తాంబూలం సమర్పయామి ||

తాంబూలచర్వణానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి || నమస్కరోమి ||

## నీరాజనం

నీరాజనం సమానీతం కర్పూరేణ సమన్వితం | తుభ్యం దాస్యామ్యహం దేవి గృహ్యతాం విష్ణువల్లభే ||

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః ఆనందకర్పూర నీరాజనం దర్శయామి ||

నీరాజనానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి ||

## మంత్రపుష్పం

పద్మాసనే పద్మకరే సర్వలోకైకపూజితే | నారయణప్రియే దేవీ సుప్రీతా భవ సర్వదా ||

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః మంత్రపుష్పం సమర్పయామి ||

ఇప్పుడు అమ్మవారి కలశమునకు తోరం కట్టి, మీ కుడిచేతికి కూడ ఈ క్రింది శ్లోకంతో చదువుతూ తోరం కట్టుకోవాలి.

బద్నామి దక్షిణేహస్తే నవసూత్రం శుభప్రదం | పుత్రపౌత్రాభివృద్ధించ మమ సౌఖ్యం/సౌభాగ్యం దేహిమే రమే ||

## వరలక్ష్మీవ్రతకథ

శ్రీ మహాగణాధిపతయే నమః

శ్రీ గురుభ్యోనమః

కథాశ్రవణానికి ముందు చేతిలో అక్షతలు పట్టుకోవాలి. అక్షతలు కింద పడకుండా చూసుకోవాలి. కథ విన్నాక ఈ అక్షతలు అమ్మవారి పాదాల దగ్గర ఉంచాలి. ఆ అక్షతలు తరువాత శిరస్సున వేసుకోవాలి. అప్పుడు అమ్మవారి అనుగ్రహం మనకి సంపూర్ణంగా లభిస్తుంది. ఒకానొకప్పుడు భృగుమహర్షి చెప్పిన కథ. భవిష్యోత్తర పురాణంలో ఉన్న కథ. ఈ కథే ఇప్పుడు వరలక్ష్మీ వ్రత కథగా జగత్ప్రసిద్ధికెక్కింది.

స్వాయంభువమనువు కాలంలో భృగుమహర్షి విష్ణువక్షఃస్థలం మీద ఎడమ కాలితో తన్నాడు. దానితో లక్ష్మీదేవి ఆయన్ని విడిచి పెట్టి వెళ్ళిపోయింది. అప్పుడు మహాబాధపడిన భృగువు ఎంత పెద్ద పొరపాటు చేసాను. లక్ష్మీదేవి విష్ణు వక్షఃస్థలం మీద నిరంతరం కొలువై ఉంటుంది. అటువంటి వక్షఃస్థలం మీద కాలితో తన్నాను. దానితో లక్ష్మీదేవికి ఆగ్రహం వచ్చింది. దానితో శ్రీనివాసుని విడిచి వెళ్లిపోయింది. భార్యాభర్తలను విడదీయడం మహాపాపం అని శాస్త్రం చెపుతోంది. అందునా లక్ష్మీనారాయణులని విడదీయడం మహాపాపం. ఈ పాపానికి ప్రాయశ్చిత్తం ఏమి చేయాలి అని ఆలోచించి ఆ తరువాత లక్ష్మీదేవి కోసం కఠోర తపస్సు చేసాడు. ఆ తపస్సుకి మెచ్చుకుని అమ్మవారు లక్ష్మీదేవి ప్రత్యక్షమైంది. వెంటనే ఆయన అమ్మవారి కాళ్ళ మీద పడి అమ్మా! విష్ణువక్షఃస్థలం మీద తన్నాను. నువ్వు ఆయన మీద అలిగి కరవీరపురం వెళ్లిపోయావు. దంపతులని వేరు చేసిన ఈ పాపం నుంచి నేను విముక్తి పొందాలి. దానికి ఒకటే మార్గం. మళ్ళీ నిన్ను

విష్ణువుకి ఇచ్చి పెళ్లి చేస్తే ఈ పాపం తొలగిపోతుంది. విష్ణువుకి నిన్ను ఇచ్చి పెళ్లి చేయాలి అంటే నాకు నువ్వు కూతురిగా పుట్టాలి. పుట్టి నన్ను అనుగ్రహించు అని భక్తితో ప్రార్థించాడు.

అమ్మవారు లక్ష్మీదేవి కరుణాస్వరూపిణి కనుక తథాస్తు నీకూ, నీ భార్య ఖ్యాతికి నేను పుత్రికగా పుడతాను అని వరం ఇచ్చింది. ఆ మాట నిలబెట్టుకుని ఒక శుభముహూర్తంలో భృగువు ద్వారా భృగువు భార్యలలో ఒకరైన ఖ్యాతి గర్భంలో ప్రవేశించింది. ఆ తరువాత ఆవిడ శ్రావణ మాసంలో పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారం నాడు జన్మించింది. భృగువునకు కూతురిగా పుట్టింది కనుక ఆమెను భార్గవి అన్నారు. ఈ విధంగా భార్గవిగా ఆవిడ పుట్టిన వారమే శ్రావణ మాసంలో పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారం. అప్పటినుండీ ఆవిడ వరలక్ష్మిగా ప్రసిద్ధి కెక్కింది. భృగువుకి, ఆయన భార్యకి వరాలు ఇచ్చింది. తదనంతరం భృగుమహర్షి ఈ భార్గవిని విష్ణువుకి ఇచ్చి పెళ్లి చేసి సాక్షాత్తు నారాయణుడి కాళ్లే కడిగి ఆ నీళ్ళు నెత్తి మీద జల్లుకున్నాడు. భూలోకంలో వరుడి కాళ్ళు కడిగి మామగారు ఆ కాళ్ళ నీళ్ళు నెత్తి మీద జల్లుకొని నేను ధన్యాత్ముడిని అయ్యాను అనుకున్నాడు. అల్లుడు విష్ణుస్వరూపుడు. నారాయణ స్వరూపుడు అయిన వరుడి కాళ్ళు కడుగుతున్నాను అని సంకల్పం చెపుతారు. తద్వారా ఈ నరుడు కూడా నారాయణుడు అవుతున్నాడు. కానీ భృగువు అదృష్టం నారాయణుడికే కాళ్ళు కడిగాడు. ఆ నీళ్ళు శిరస్సున జల్లుకున్నాడు. పైగా నారాయణుడి పాదాల నుంచి గంగ పుట్టింది. ఆ గంగతో ఆయన కాళ్ళే కడిగి అదృష్టవంతుడు అయ్యాడు. అప్పటి నుంచీ ఆయనకి లక్ష్మీదేవికి ఒక వరం అడగాలని కోరిక కలిగింది.

అందుకని కన్యాదానం అయిపోయిన వెంటనే లక్ష్మీదేవికి, నారాయణుడికి మళ్ళీ నమస్కరించి అమ్మా, నువ్వు గొప్ప వరం ఇచ్చావు. శ్రావణమాసంలో పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారం నాడు జన్మించి వరలక్ష్మివి అయ్యావు. నన్ను అనుగ్రహించావు. ఇక మీదట ఈ తిథి, ఈ వారం శాశ్వతంగా వరలక్ష్మీవ్రతంగా జగత్ప్రసిద్ధికెక్కాలి. నువ్వు నాకు కూతురిగా పుట్టావు అని ప్రజలు నన్ను తలచుకోవాలి. కాబట్టి పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారం నాడు వరలక్ష్మీవ్రతాన్ని భక్తితో ఆచరించిన వాళ్లకి సకల శుభాలూ ప్రసాదించు అని ప్రార్థిస్తే అప్పుడు ఆమె అలాగేనని పూజా విధానం నువ్వే చెప్పు అని అన్నది. ఇప్పుడు చేసిన పూజా విధానం అంతా వరలక్ష్మీదేవి కోరిక మీద భృగువు వ్రాసాడు. అందుకే దీనికి భృగుస్మృతి అని పేరు.

భృగుమహర్షి శ్రావణమాసంలో పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారం నాడు మా అమ్మాయి వరలక్ష్మిని పూజించండి. తెల్లవారుజామునే లేచి తలారా స్నానం చేసి అన్ని పదార్థాలు సూర్యోదయ సమయానికి పూజామందిరంలో సిద్ధం చేసుకోవాలి. ముందుగా విఘ్నేశ్వరుని పూజించి తదనంతరం అమ్మవారిని ఒక కలశంలోకి ఆవాహన చేసి, సువర్ణ ప్రతిమ కానీ, వెండి ప్రతిమ కానీ లేక మట్టి ప్రతిమ కానీ పెట్టుకుని, అమ్మవారి విగ్రహాన్ని పెట్టుకుని ఆ అమ్మవారికి కూడా షోడశోపచారాలు సమర్పించాలి. విఘ్నేశ్వర పూజానంతరం

అమ్మవారిని పూజించాలి. తొమ్మిదిగ్రంథులు ఉన్నటువంటి తోరాన్ని పూజించాలి. అనంతరం కథ వినటానికి ముందు ఈ తోరాన్ని కుడి చేతికి కట్టుకోవాలి. కట్టుకుని చేతిలోకి అక్షతలు పట్టుకుని అమ్మవారి కథ విని ఆ కథాక్షతలు అమ్మవారి పాదాల దగ్గర ఉంచి శిరస్సున వేసుకునే వారికి సకల శుభాలు కలుగుతాయి. వరలక్ష్మీ కటాక్షం లభిస్తుంది అని ఆయన ఈ పూజావిధానాన్ని మనకి అందించాడు. అమ్మవారికి రకరకాల ఫలాలు సమర్పించాలి. వీటితో పాటు తొమ్మిది రకాల పిండి వంటలు మన శరీరమునకు పనికి వచ్చే తొమ్మిది రకాల పిండివంటలను నవకాయపు పిండివంటలు అంటారు. ఈ విధంగా నవకాయపు పిండివంటలు, అపూపాలు అమ్మవారికి యథాశక్తి సమర్పించాలి. అనంతరం అమ్మవారు పుట్టిన ఈ కథని వినాలి అని భృగువు చెప్పాడు.

ఈ కథ ఒకప్పుడు నైమిశారణ్యంలో సూతమహర్షి శౌనకాది మునులకు చెప్పాడు. భృగుమహర్షికి కూతురిగా పుట్టిన ఈ కథని విన్నాము. భృగువు తరువాత ఈ వ్రతాన్ని మరి ఎవరైనా చేసారా అని వాళ్లు అడిగితే ఆయన భవిష్యోత్తరపురాణంలో ఈ వ్రతం చేసిన చారుమతి అనే ఒకానొక ఆవిడ కథని చెప్పాడు. ఒకప్పుడు పార్వతీదేవి పరమేశ్వరుడికి కైలాసంలో ఉండగా నమస్కరించి ఇలా అన్నది. భూలోకంలో ఈమధ్య కాలంలో ఎక్కువ మంది దారిద్ర్యంతో బాధపడుతున్నారు. కొందరు అశాంతితో, కొందరు అజీర్ణంతో, కొందరు తిండి ఎక్కువ అయ్యి, కొందరికి డబ్బు ఎక్కువ అయ్యి, కొందరికి డబ్బు లేక ఏదో ఒక బాధ పడుతున్నారు. ఈ బాధలు అన్నీ తొలగి స్త్రీలు సంపదలు పొందటానికి సౌభాగ్యం పొందటానికి ఏ వ్రతం చేస్తే బాగుంటుందో చెప్పు అని పార్వతీదేవి పరమేశ్వరుణ్ణి అడిగింది. అప్పుడు పరమేశ్వరుడు ఆమెకి ఈ కథ చెప్పాడు. భృగుమహర్షికి వరలక్ష్మీ దేవి కూతురిగా పుట్టిన కథ చెప్పాడు. అప్పటి నుంచి వరలక్ష్మీ వ్రతం అనే ఒక వ్రతం జగత్ప్రసిద్ధికెక్కింది. ఆ వ్రతాన్ని చేసిన వాళ్ళు సకల శుభాలు పొందుతారు. వాళ్ళకి ఉన్న కష్టాలు తొలగి పోతాయి.

ఒకప్పుడు ఈ వ్రతాన్ని కుండినపురంలో ఉండే చారుమతి చేసింది. కుండినపురం అప్పట్లో మగధదేశంలో ఉండేది. తరువాత మగధదేశం నుంచి విడిపోయి కుండినపురం మహారాష్ట్ర విదర్భదేశంలోకి వెళ్ళిపోయింది. ఒకప్పుడు మగధసామ్రాజ్యం చాలా పెద్దది. మగధరాజ్యం చాలా విశాల సామ్రాజ్యం. ఆ రోజుల్లో కుండినపురం మగధకి అనుబంధంగా ఉండేది. కాలక్రమేణా రాజ్యాలు విడిపోయాయి. విడిపోయాక విదర్భదేశం విడిపోయింది. ఆ విదర్భలోకి కుండిన పురం చేరింది. నాగపూర్ ఒకప్పుడు కుండినపురం. కానీ ఆనాడు మగధసామ్రాజ్యం ఇదంతా బీహార్ లో ఉండేది. కుండినపురంలో చారుమతి అనే ఒక భక్తురాలు ఉండేది. ఆమెకి పెళ్లి అయింది. అత్తామామ ఉన్నారు. భర్త చాలా ఉత్తముడు. ఈమె పరమఉత్తమురాలు. రోజూ అత్త మామలకి నమస్కారం చేసేది. చారుమతికి సహనం, ఓపిక ఎక్కువ. భర్తను పూజించేది. హాయిగా

సుఖంగా జీవితం గడుపుతున్నది. ఈమె మంచి నడవడిక కలిగి ఉండటం వలన అమ్మవారు మహాలక్ష్మికి ఈమె మీద అభిమానం కలిగింది.

ఒకరోజున చారుమతి గాఢంగా నిద్రపోతూ వుండగా ఆవిడకు కల వచ్చింది. ఆ కలలో లక్ష్మీదేవి కనపడింది. కనపడి, చారుమతీ నేనే వరాలు ఇచ్చే లక్ష్మిని. నీ భక్తి నన్ను ఆనందపరచింది. నువ్వు పతిభక్తి, మాతృభక్తి, పితృభక్తి, శ్వశుర భక్తి (అత్తమామలపై), అన్ని రకాలుగా ఎంతో భక్తిశ్రద్ధలు కలిగి ఉన్నదానివి. అందుకే నీమీద నాకు అభిమానం కలిగింది. నిత్యం నువ్వు నన్ను భక్తితో పూజిస్తూ ఉంటావు. ఆ పూజ కూడా నాకు ఆనందమే కలిగించింది. అందుకే నీకు వరాలు ఇవ్వాలి అనుకుంటున్నాను. కొద్ది రోజులలో శ్రావణ మాసం వస్తోంది. పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారం నాడు వరలక్ష్మి అనే పేరుతో భూలోకంలో భృగువునకు, ఖ్యాతికి పుత్రికగా పుట్టాను. అది నా జన్మ వారం. ఆ వారం నన్నుపూజించు అని పూజావిధానం అంతా చెప్పి అలా పూజిస్తే మీ కోరికలు అన్నీ తీరుస్తాను అని చెప్పింది. ఈవిడ కలలోనే వరలక్ష్మీదేవికి పదేపదే నమస్కరించింది. నేను ఎన్ని జన్మలలో ఏ పుణ్యం చేసానో తల్లీ! నువ్వు కనిపించావు నీ పూజ తప్పక చేస్తాను అని అంటూ ఉండగా మెలకువ వచ్చింది. ఓహో ఇదంతా కలా, నిజమే అనుకున్నాను. ఆవిడని ప్రార్థించినట్టే అనిపించింది. అని ఆనంద పడి నిరాశ కూడా పడింది. కలలో కనపడిన అమ్మ ఇలలో కనపడితే ఎంత బావుండును. అయితేనేం కలలో అమ్మ తన వ్రతం చేయమని నన్ను ఆజ్ఞాపించింది. ఆ వ్రతం చేద్దామని అనుకుంది.

ఉదయము లేవగానే భర్తకి, అత్తమామలకు నమస్కరించి రాత్రి నాకు కల వచ్చింది. కలలో లక్ష్మీదేవి కనిపించి వ్రతం చేయమంది. వ్రత విధానం ఇలా అని చెప్పింది. ఆవిడ శ్రావణ పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారం నాడు పుట్టిందిట అని జరిగింది అంతా చెప్పగానే వాళ్లు ఆనంద పడిపోయి స్వయంగా లక్ష్మీదేవి కలలో కనపడి నా వ్రతం చేయి అంటే ఇంతకంటే అదృష్టం ఏముంటుంది వ్రతం చెయ్యకుండా ఎలా ఉంటాము? నువ్వు చెప్పినట్టే చేద్దాం అన్నారు వాళ్ళు. ఇంక అక్కడినుండి వాళ్లు ఎప్పుడు శ్రావణమాసం వస్తుందా, పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారం ఎప్పుడు వస్తుందా, ఆరోజు వరలక్ష్మీ వ్రతం చేద్దాము అని ఎదురుచూసారు. మొత్తానికి శ్రావణ శుక్రవారం వచ్చింది.

ఆరోజుకి ముందు రోజే పూజామందిరం అంతా చక్కగా అలికి ముగ్గులు పెట్టి అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారం నాడు పొద్దుటే లేచారు. ముత్తైదువలతో పాటు ఈవిడ కూడా శుభ్రంగా స్నానం చేసి పూజకి కావలసిన పుష్పాలు, గంధం, ధూపం, దీపం నైవేద్యాలు అన్నీ సిద్ధం చేసుకున్నారు. ముందుగా గణపతిని పూజించుకున్నారు. తరువాత వరలక్ష్మి మాతని 16 రకాల ఉపచారాలతో పూజించారు. అనంతరం తొమ్మిది గ్రంథులు ఉన్న తోరాలని పూజించి వాళ్ళు కుడిచేతికి

కట్టుకున్నారు. ఆఖరున కథ విన్నారు. కథ విని అమ్మవారి చుట్టూ మూడు ప్రదక్షిణలు చేయాలి అనుకున్నారు. ఎప్పుడూ కూడా కథ అయిపోయాక మూడు ప్రదక్షిణలు చేయాలి. మొదటి ప్రదక్షిణ చేయగానే వెంటనే వాళ్ళ కాళ్ళకి బంగారపు పట్టీలు, ఆ పట్టీలకి మువ్వలు ప్రత్యక్షం అయ్యాయిట. అంతకు పూర్వం వాళ్ళకి లేవు. వీళ్ళకి ఆశ్చర్యం కలిగింది. రెండో ప్రదక్షిణ చేసారు. అది చేయగానే వాళ్ళందరి చేతులకి తొమ్మిది రకాల రత్నములు తాపడం చేయబడిన బంగారు గాజులు వచ్చాయి. మూడవ ప్రదక్షిణ చేయగానే చారుమతి ఇల్లు బ్రహ్మాండమైన భవనం లాగా మారిపోయింది. ఇంటిముందు రథాలు, గుఱ్ఱాలు, ఏనుగులు ఇలాంటి వాహనాలు వచ్చాయి. ఇంక అదీ ఇదీ అని చెప్పటానికి వీలు కాని సమస్త సంపదలు వచ్చాయిట. దాంతో వాళ్ళు బ్రహ్మానందభరితులు అయ్యారు. అమ్మవారి అనుగ్రహం పొందారు. చారుమతి కూడా వచ్చిన ఐశ్వర్యం తాను ఒక్కతే అనుభవించకుండా ముత్తైదువలందరికీ తలకో కాసిని పంచిపెట్టింది. వాళ్ళకి భోజనాలు పెట్టింది. ప్రసాదాలు తిన్నది. కథాక్షతలు శిరసున వేసుకున్నది.

ఇక అప్పటి నుంచి యావజ్జీవితం వాళ్ళు సుఖ సంతోషాలతో వర్ధిల్లారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారం నాడు వరలక్ష్మీ వ్రతం చేయటం ఆవిడ మర్చిపోలేదు. దైవానుగ్రహం వల్ల ఆవిడ పూజ చేసినంత కాలం ఆటంకం కూడా రాలేదు. శౌనకాది మునులకు ఒక అనుమానం వచ్చింది. చారుమతి అదృష్టవంతురాలు లక్ష్మీ కటాక్షం పొందింది. అందువల్ల ఆవిడకి ఏ ఆటంకం రాలేదు. కానీ కలియుగంలో మానవ స్త్రీలకి ఎన్నో ఆటంకాలు ఉంటాయి. ఒకవేళ వరలక్ష్మీ వ్రతం రోజున స్త్రీలకి అశుచి వస్తే అప్పుడు ఈ వ్రతం ఎలా చేయాలి. వ్రతం ఆ సంవత్సరమునకు పోయినట్టేనా అని అడిగారు. పోలేదన్నాడు సూతుడు. మొదటి శుక్రవారం నుంచి చివరి శుక్రవారం లోపు ఏ శుక్రవారం అయినా వరలక్ష్మీ వ్రతం చేసుకోవచ్చు. పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారం నాడు ఏ కారణం చేత నయినా ఆశుచి వచ్చినట్టు అయితే శ్రావణమాసంలో వచ్చే ఏ శుక్రవారం నాడు అయినా వ్రతం చేసుకోవచ్చు. ఒకవేళ ఆటంకం ,వస్తుంది అన్న అనుమానం వస్తే మొదటి శుక్రవారమే చేసుకోమన్నారు. ఈ విధంగా ఏదో ఒక శ్రావణశుక్రవారం నాడు అయినా వ్రతం చేసిన వాళ్ళకి వరలక్ష్మీ అనుగ్రహం లభిస్తుంది. కానీ వ్రతం మాత్రం చేయాలి అనగానే పార్వతీదేవి ఈ వ్రతాన్ని తానుకూడా చేసింది, ఇతరులకి చెప్పింది. చారుమతి భూలోకంలో సుఖాలు పొందాక శరీరం విడిచిపెట్టాక మోక్షలక్ష్మి కూడా పొందింది. ఆ విధంగానే మనం కూడా ఈ వ్రతం చేస్తే ఇహలోకంలో సంపదలు పొందుతాము శరీరం విడిచిపెట్టాక ముక్తిని కూడా పొందుతాము. అంత పవిత్రమైనది ఈ వరలక్ష్మీవ్రతం. ఈవిధంగా పురాణాలలో ఉన్న ఈ కథని శ్రద్ధతో విన్నవాళ్ళు, చూసిన వాళ్లూ శుభాలే పొందుతారు.

శ్రీ వరలక్ష్మీ మాతకీ జై!

ఇప్పుడు అక్షతలు అమ్మవారి పాదాల దగ్గర ఉంచాలి. కొన్ని నెత్తి మీద వేసుకోవటానికి వీలుగా ఒక పక్కన పెట్టుకోవాలి. మళ్ళీ నైవేద్యం నిమిత్తం ఒక పండు అక్కడ పెట్టుకోవాలి. నైవేద్యం అయిపోయాక హారతి ఇచ్చుకోవాలి.

## నైవేద్యం

ఓం భూర్భువస్సువః ఓం తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ సత్యంత్వర్తేన పరిషించామి | అమృతమస్తు అమృతోపస్తరణమసి

శ్రీ వరలక్ష్మి దేవ్యై నమః కదలీఫలే నివేదయామి

ఓం ప్రాణాయస్వాహా, ఓం అపానాయ స్వాహా, ఓం వ్యానాయ స్వాహా, ఓం ఉదానాయ స్వాహా, ఓం సమానాయ స్వాహా, ఓం బ్రహ్మణే నమః మధ్యే మధ్యే పానీయం సమర్పయామి, అమృతానపిధానమసి, ఉత్తరాపోశనం సమర్పయామి.

హస్తౌ ప్రక్షాళయామి, పాదౌ ప్రక్షాళయామి, ముఖే ఆచమనీయం సమర్పయామి.

అవకాశం ఉన్నవారు సూర్యహారతి, చంద్రహారతి, నందిహారతి, నక్షత్రహారతి, నాగహారతి, పంచహారతి, నందిహారతి, సింహహారతి, త్రిశూలహారతి, కుంభహారతి, మొదలైనవి ఇవ్వవచ్చు.

సంతతశ్రీరస్తు సమస్త సన్మంగళాని భవంతు నిత్యశ్రీరస్తు నిత్య మంగళాని భవంతు

వరలక్ష్మి దేవతాయై నమః కర్పూర నీరాజనం దర్శయామి.

నీరాజనానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి. నమస్కరోమి.

నమః పార్వతీ పతయే హరహర మహాదేవ హర.

జై శ్రీ మాతా మహారాజ్ఞి కీ జై.

తెలిసికానీ తెలియకకానీ పదిరకాల పాపాలు చేస్తాము. ఆ పదిరకాల పాపాలు పోవటం కోసం దశ హారతుల కార్యక్రమాన్ని మనకి మంత్రశాస్త్రం ఇచ్చింది.

## మంత్రపుష్పం

మహాదేవ్యైచ విద్మహే విష్ణుపత్న్యై చ ధీమహి తన్నో లక్ష్మీః ప్రచోదయాత్ ||

శ్రీ వరలక్ష్మి దేవతాయై నమః అనేక సువర్ణ దివ్య వేదోక్త మంత్ర పుష్పాంజలిం సమర్పయామి

## ప్రదక్షిణం

యానికానికచ పాపాని జన్మాంతర కృతానిచ తాని తాని ప్రణస్యంతి ప్రదక్షిణ పదేపదే

పాపోహం పాప కర్మాఽహం పాపాత్మా పాప సంభవః త్రాహి మాన్ కృపయా దేవి శరణాగత వత్సలే

అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ తస్మాత్ కారుణ్య భావేన రక్ష రక్ష పరమేశ్వరీ!

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః ఆత్మ ప్రదక్షిణాది సర్వోపచారార్థం అక్షతాన్ సమర్పయామి.

మంత్రహీనం క్రియా హీనం భక్తి హీనం పరమేశ్వరీ |

యత్పూజితం మయా దేవి పరిపూర్ణం తదస్తు మే ||

అనయా ధ్యాన ఆవాహనాది అష్టోత్తర శత నామ పూజాత్ భగవతి సర్వాత్మికే ఏతత్తం శ్రీ వరలక్ష్మీ దేవతా సుప్రీతా సుప్రసన్నా వరదా భవతు. ఏతత్ ఫలం శ్రీ వరలక్ష్మీ దేవతా పాదారవిందార్పణ మస్తు.

శ్రీ వరలక్ష్మీ దేవతా ప్రసాదం శిరసా గృహ్ణామి. అక్షతలు శిరస్సుపై వేసుకుని నమస్కారం చేసుకుని లెంపలు వేసుకోవాలి.

## ఉద్వాసన మంత్రం

ఓం యజ్ఞేన యజ్ఞ మయజంత దేవాః తాని ధర్మాని ప్రథమాన్యాసన్ తేహనాకం మహిమానస్సంతే యత్ర పూర్వా సాధ్యాస్సంతి దేవాః

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః యథాస్థానం ప్రవేశయామి

క్షేమార్థే పునరాగమనాయచ

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః సర్వాపరాధాన్ క్షమస్వ

యదక్షర పదభ్రష్టం మాత్రా హీనంతు యద్భవేత్

తత్సర్వం క్షమ్యతాం దేవి నారాయణి నమోస్తుతే

విసర్గ బిందు మాత్రాణి పద పాదాక్షరాణిచ

న్యూనం సంపూర్ణతాం యాతి సద్యోవందే తమచ్యుతమ్.

శ్రీ వరలక్ష్మీదేవతాయై నమః సర్వ అపరాధాన్ క్షమస్వ

సర్వం శ్రీ గురుచరణారవిందార్పణమస్తు    బలం గురోః ప్రవర్ధతామ్    లోకాః సమస్తాః సుఖినో భవంతు